పేదలకు అండగా ఉంటా

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, నవంబర్ 20: పేద ప్రజలకు ఎల్లప్పుడు అన్ని విధాలుగా అండగా ఉంటానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ సీసీ నగర్‌కు చెందిన కుమారికి మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.3లక్షల ఆర్థిక సహాయం పత్రాన్ని బుధవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో బాధితురాలి భర్త సత్తిబాబుకు అందజేశారు. గత కొద్ది రోజులుగా కుమారి మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నది. వైద్యులకు చూపించగా పరీక్షలు జరిగి చికిత్స చేయాలని సూచించారు. ఇందుకు భారీగా ఖర్చు అవుతుందని చెప్పారు. రోజువారి భవన నిర్మాణ కూలీపని చేసుకొని కుటుంబాన్ని పోషించే సత్తిబాబు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి తన పరిస్థితిని వివరించాడు. చికిత్స కోసం సహాయం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.3లక్షలు మంజూరు చేయించారు. ఈ ఎల్‌వోసీ పంపిణీ కార్యక్రమంలో నాయకులు లక్ష్మిపతి, జనార్దన్, అబ్బాస్, రాము తదితరులు పాల్గొన్నారు.



సత్తిబాబుకు ఆర్థిక సహాయ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బీసీఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 20: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ (సీబీసీఎస్) మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్టు పేర్కొన్నారు.

అధునాతన ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు

బేగంపేట్, నవంబర్ 20: ఆధునిక అడాప్టివ్ కంట్రోలర్ సిస్టంతో ట్రాఫిక్ సిగ్నల్ కష్టాలు తగ్గుతాయని మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపాశంకర్ తెలిపారు. సికింద్రాబాద్ మహంకాళి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాణిగంజ్, బైబిల్‌హౌస్, ఓల్డ్ గాస్‌మండి ప్రాంతాల్లో అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న దారిలో రెడ్ సిగ్నల్‌ను ఆటోమెటిక్‌గా గ్రీన్‌గా మార్చే అధునాతన సిస్టం అందుబాటులోకి వస్తుందన్నారు. దీంతో ట్రాఫిక్ రద్దీని కొంత వరకు తగ్గించవచ్చునని ఆయన తెలిపారు. ఇందులోని యాక్టివ్ సెన్సార్ సిస్టమ్ రోడ్డుపై వాహనాల రద్దీని గుర్తించి ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను అప్‌డేట్ చేస్తుందని వివరించారు.

'సైన్స్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి'

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 20: ఓయూ సైన్స్ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రభాకర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ మొదటి సంవత్సరం విద్యార్థులకు సమస్యలు స్వాగతం చెబుతున్నాయన్నారు. మెరుగైన విద్యాభ్యాసం, మౌలిక వసతులు కల్పించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నాణ్యమైన భోజన సదుపాయంతోపాటు స్టడీహాల్ ఏర్పాటు చేయాలని కోరారు. కావేరి హాస్టల్ నుంచి మెస్‌కు వెళ్లే దారిలో వీధి దీపాలు అమర్చాలన్నారు. పరిసరాల్లో పాములతో విద్యార్థులకు ప్రాణహాని ఉందని, తక్షణమే పరిసరాలు శుభ్రం చేసి, శానిటైజేషన్ చేయాలన్నారు.

సమస్యల పరిష్కరానికి కృషి చేయాలి

కంటోన్మెంట్, నవంబర్ 20: రెండేళ్లుగా కంటోన్మెంట్ బోర్డు పరిధిని అభివృద్ధి దిశగా నడిపించిన సీఈఓ మధుకర్‌నాయక్ ఇకపై కూడా ఆదేవిధంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎస్ శ్రీనివాస్, బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్‌కుమార్ కోరారు. బుధవారం బోర్డు కార్యాలయంలో సీఈఓను కంటోన్మెంట్ బోర్డు సీఈఓగా రెండేళ్లు పూర్తి చేస్తున్న సందర్భంగా బీఆర్ఎస్ నేతలతో కలిసి టీఎస్ శ్రీనివాస్, శ్యామ్‌కుమార్ సీఈఓను సన్మానించారు. వారు మాట్లాడుతూ రెండు, ఏడు వార్డుల్లో అసంపూర్తి డ్రైనేజీ పనులతో పాటు సీసీరోడ్ల నిర్మాణాన్ని త్వరగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెండేళ్లుగా బోర్డు పరిధిలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టితో సమస్యలను పరిష్కరించిన విధంగానే రానున్న రోజుల్లో మరింత పసకడ్బందీగా ముందుకుసాగాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని సీఈఓ మధుకర్‌నాయక్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పనస సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, రాజానంద్ తదితరులు పాల్గొన్నారు.

బోర్డు కార్యాలయంలో సీఈఓ మధుకర్‌నాయక్‌ను కలిసి సన్మానిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్‌కుమార్, తదితరులు

మెరుగైన పారిశుధ్యం కోసం

పారిశుధ్య సిబ్బందికి రిక్షాలను అందజేస్తున్న కార్పొరేటర్ కొలను లక్ష్మి

అమీర్‌పేట్, నవంబర్ 20: సనత్‌నగర్‌లో మెరుగైన పారిశుధ్య నిర్వహణకై జీహెచ్ఎంసీ సిబ్బంది నిర్వహిస్తున్న విధులకు ఎస్ఆర్టీకాలనీ వాసులంతా తమ వంతు సహకారాన్ని అందించాలని సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి కోరారు. జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ ద్వారా సనత్‌నగర్‌కు మంజూరైన గార్బేజ్ తరలింపు రిక్షాలు, డబ్బాలు, వీల్ బ్యారేజ్‌లను కార్పొరేటర్, ఖైరతాబాద్ ఏఎంవోహెచ్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి పారిశుధ్య సిబ్బందికి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజారోగ్యం దృష్ట్యా ఎవరికి వారు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్త డంపింగ్ సురక్షిత పద్ధతుల్లో తమ ఇళ్ల వద్దకు వచ్చే రిక్షాల్లో మాత్రమే డంప్ జరిగేలా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథపాలకుడికి ఘన సన్మానం

అమీర్‌పేట్, నవంబర్ 20: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చిక్కడపల్లిలోని కేంద్ర గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో శాఖ గ్రంథాలయం ఎస్ఆర్ నగర్ గ్రంథపాలకుడు హరిబాబును వేడుకల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. సామాన్యులతో పాటు విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకునేలా గ్రంథాలయాన్ని మెరుగైన పద్ధతుల్లో నిర్వహిస్తున్న హరిబాబు కృషికి గుర్తింపుగా జిల్లా అదనపు కలెక్టర్ పలని కదిరవన్, గ్రంథాలయ కార్యదర్శి పద్మజ ఈ సందర్భంగా సన్మానించారు.

రైల్వే అధికారులను కలిసిన కార్పొరేటర్

రైల్వే ఉన్నతాధికారులకు వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ సునీత

అడ్డగుట్ట, నవంబర్ 20: దక్షిణ మధ్య రైల్వేకు సంబంధించిన పలువురు సీనియర్ అధికారులను మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత బుధవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ఆదేశాల మేరకు మెట్టుగూడ డివిజన్‌కు సంబంధించిన పలు సమస్యలపై ఆమె అధికారులను కలిసి చర్చించారు. విజయపురికాలనీలో నాలాపై స్లాబ్ నిర్మాణం, నాలా విస్తరణలో రైల్వే సహకారానికి ప్రతిపాదనలను అందించారు. అంతేకాకుండా దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న దేవాలయాలు, చర్చిలు, మసీదుల వంటి ప్రార్థనా మందిరాలకు రైల్వే అధికారులు నోటీసులను జారీ చేయడం శోచనీయమని ఆమె అన్నారు. విజయపురికాలనీలో నాలా విస్తరణ పనులను వెంటనే ప్రారంభిస్తామని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు

చిక్కడపల్లి, నవంబర్ 20: బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్టు కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్ అన్నారు. ఆశ్రయ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 18 ఏండ్ల బాలలందరూ బాడిబాట పట్టాలని సూచించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థలో ఉంటూ చదువుకుంటున్న బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. డాక్టర్ శాలిని, ఆశ్రయ్‌త స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి మల్లారెడ్డి, ఎంవీ ఫౌండేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఆశ్రయ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

దర్గా హజ్రత్ సయ్యద్ హసన్ వేడుకలు

న్యూబోయిన్‌పల్లి పెన్షన్‌లైన్ ఖాదర్ ఝండా ఇంతేజామియా కమిటీ దర్గా హజ్రత్ సయ్యద్ హసన్ దులే షా ఖాద్రీ (అర్‌హెచ్) 375వ ఏ షరీఫ్ వేడుకలు ముస్లిం బోర్డు శ్మశానవాటికలో ఘనంగా జరిగాయి. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు సర్దార్ హుస్సేన్, ఉపాధ్యక్షుడు షేక్ జావీద్, జనరల్ సెక్రటరీ అబ్దుల్ కలీం, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ సాజిద్, కోశాధికారి సయ్యద్ అవైజ్, ముస్లిం బోర్డు అధ్యక్షుడు హిప్జుర్ రహ్మాన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

– బొల్లారం, నవంబర్ 20:

కాలనీ డ్రైనేజీ సమస్య పరిష్కరించరూ..

బొల్లారం, నవంబర్ 20: కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు పరిధిలోని రాజీవ్‌కాలనీలో డ్రైనేజీ సమస్యతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన దుర్వాసన రావడంతో తరుచూ ఆనారోగ్యం బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్, ఎమ్మెల్యే శ్రీగణేశ్ దృష్టికి తీసుకెళ్లామని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కాగా ఇప్పటి వరకు సమస్యను పరిష్కరించలేదని, బోర్డు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయాలని కోరారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

అడ్డగుట్ట, నవంబర్ 20: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తబిత శ్రీ, శిశు సేవా ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆచార్య అహరోన్ తీగుళ్ల అన్నారు. శాంతినగర్‌లోని షీబాలత హైస్కూల్ ఆవరణలో ఆశ్రమం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలకు బీపీ, షుగర్‌తో పాటు సాధారణ పరీక్షలను నిర్వహించి వారికి మందులను పంపిణీ చేశారు. అహరోన్ మాట్లాడుతూ పేదల కోసం ఆశ్రమం ఆధ్వర్యంలో 22 ఏండ్లుగా సామాజిక సేవ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమం డైరెక్టర్ ఎలీషమ్మ, ఉపాధ్యక్షురాలు యాదమ్మ, కార్యదర్శి రోజ, డాక్టర్ రెబికా ప్రియదర్శిని, వైద్య సిబ్బంది వెనోరికా మోసెస్ పాల్గొన్నారు.

మందులను పంపిణీ చేస్తున్న వైద్యులు

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, నవంబర్ 20: టీఎస్ ఎస్‌పీడీసీఎల్ ఆజామాబాద్ డివిజన్ 11కేవీ ఈసీ కాలనీ, బతకమ్మకుంట, సంజీయ్యనగర్, శివాలయం టెంపుల్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా గురువారం(నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ జి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈసీ కాలనీ ఫీడర్ పధిలోని శివం, శారదానగర్, సాయిబాబానగర్, ఈసేవా, బాగ్‌అంబర్‌పేట్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు బతుకమ్మకుంట ఫీడర్ పరిధిలోని పాములబస్తీ, మల్లన్న టెంపుల్, గంగానగర్, పోచమ్మటెంపుల్, బతుక్మమకుంట పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారు. మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు సంజీవయ్యనగర్ ఫీడర్ పధిలోని తిలక్‌నగర్, మీసేవా, సంజీవయ్యనగర్, శివాలయం టెంపుల్ ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శివాలయం టెంపుల్ ఫీడర్ పధిలోని శివాలయం, తాడికాంపౌండ్, సంజీవయ్యనగర్, బాలాజీ ఆర్కేడ్, కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

లష్కర్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బేగంపేట్, నవంబర్ 20: విద్యుత్ లైన్లలో తలెత్తిన సాంకేతిక లోపాలు, ట్రిమ్మింగ్ కారణంగా నేడు (గురువారం) సికింద్రాబాద్ ప్యారడైజ్ ఏఈడీ పరిధిలో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేపడుతున్నట్టు ఎలక్ట్రిసిటీ అధికారులు తెలిపారు. ఉస్మానియా సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం విధిస్తున్నట్టు చెప్పారు. మెట్టుగూడ ఫీడర్ పరిధిలోని ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మెట్టుగూడ పార్కు, రైల్వేస్టేషన్ క్లబ్, బీఎస్ఎన్ఎల్, ఎక్చేంజ్, అశోక లైబ్రరీ, బొందల గడ్డ, కృపా అపార్ట్‌మెంట్, స్కైలాబ్ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తారు. అలాగే కేవీ ఆర్టీసీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు వరకు ఆర్టీసీ ఆసుపత్రి, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషియన్ ల్యాబ్, తార్నాక, టెలిఫోన్ ఎక్చేంజ్, ఇన్‌సైడ్ హుడా, హెచ్ఎండీఏ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్టు అధికారులు వెల్లడించారు.

పవర్‌బోర్ పనులు ప్రారంభం



పవర్ బోర్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ

ప్రజా సమస్యల పరిష్కరానికి కృషి

అడ్డగుట్ట: ప్రజా సమస్యల పరిష్కరానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్టు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి అన్నారు. బుధవారం అడ్డగుట్ట సీ సెక్షన్‌లో పవర్‌బోర్ పనులను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మారావు సహకారంతో పవర్‌బోర్ పనులను ప్రారంభించినట్టు ఆమె తెలిపారు. రానున్నకాలంలో మరిన్ని అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, సత్తయ్యగౌడ్, అమర్ బాన్సోడే, నర్సింగ్, అయోధ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 20: బౌద్ధనగర్ డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్టు స్థానిక కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ కంది శైలజ అన్నారు. డివిజన్ ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. డివిజన్‌లోని ఎల్ఎన్‌నగర్‌లో నూతనంగా వేస్తున్న పవర్ బోర్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అన్నివర్గాలకు మేలు చేకూర్చారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ హయాంలో సంక్షేమ పథకాల్లో కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

కంటోన్మెంట్, నవంబర్ 20: ప్రతి ఆడబిడ్డను కాంగ్రెస్ సర్కారు పాలనలో అన్ని విధాలుగా ఆదుకుంటామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. బుధవారం పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 33 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సంక్షేమ ఫలాలు మొదటగా పేదవారికి అందిస్తామని చెప్పారు. ప్రతి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి పథకాన్ని పెళ్లి జరిగిన వెంటనే చెక్కు అందించే విధంగా చూస్తామన్నారు. సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అందించే విధంగా చూస్తానని ఆయన పేర్కొన్నారు.

పికెట్ క్యాంపు కార్యాలయం వద్ద కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్

పుస్తకం అపారమైన జ్ఞాన నిధి

చిక్కడపల్లి, నవంబర్ 20: పోటీ పరీక్షల సిద్ధమవుతున్న అభ్యర్థులకు నగర గ్రంథాలయం కేంద్రంగా మారిందని నగర కేంద్ర గ్రంథాలయ పర్సన్ ఇన్‌చార్జి, హైదరాబాద్ అడిషన్ కలెక్టర్ పళని కదిరవన్ అన్నారు. చిక్కడపల్లి నగర గ్రంథాలయ సంస్థలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పుస్తకం అపారమైన జ్ఞానానికి నిదర్శనమని అన్నారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ మాట్లాడారు. గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగులను, ఉద్యోగులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. సమావేశంలో గ్రంథాలయ మాజీ ఉద్యోగుల సంఘం నాయకులు కొక్కుల దేవేందర్, సత్యనారాయణ, గ్రంథాలయం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చాగంటి ఆయోధ్య, కార్యదర్శి బొల్లం మహేందర్, వరప్రసాద్, సభ్యులు నరేందర్, కృష్ణారెడ్డి, వెంకటేశ్‌యాదవ్, సుఖేశ్‌కుమార్, వెంకటేశ్వర్‌రెడ్డి, అవినాష్, శుక్ల ప్రతిభారెడ్డి, లలిత, లక్ష్మికుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 20: ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ కాశింను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ బృందం బుధవారం శుభాకాంక్షలు తెలిపింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్ నేతృత్వంలో బృందం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఆయా సంఘాల నాయకులు వెంకటస్వామి, సామేలు, డాక్టర్ పల్లెర్ల సుధాకర్, శివ, రఘువరన్, అజయ్, మహేశ్, ఆదిత్య, డాక్టర్ నాగేందర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

కుల జనాభా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలి

చిక్కడపల్లి, నవంబర్ 20: కుల జనాభా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ విజయ్‌కుమార్‌గౌడ్, బీసీ కుల సంఘాల చైర్మన్ గణేశ్‌చారితో కలిసి బుధవారం బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రావుకు విజ్ఞప్తి చేశారు. బీసీలకు న్యాయంగా రావాల్సిన హక్కులపై వినతిపత్రం అందజేశారు. కుల గణన పూర్తి కావచ్చిందని రిజర్వేషన్లు అమలు చేయాలని బాల్‌రాజ్‌గౌడ్ కోరారు.

న్యాయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

చిక్కడపల్లి, నవంబర్ 20: న్యాయ వృత్తి చాలా ఉన్నతమైందని, సాంకేతిక సదుపాయాల సహకారంతో న్యాయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని న్యాయ విద్యార్థులకు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు జూనియర్ జడ్జి సాయికుమార్ సూచించారు. బాగ్‌లింగంపల్లి డాక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కళాశాలలో మొదటి సంత్సరం విద్యార్థులకు ఓరియెటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ న్యాయవృత్తిలో విలువలను పాటించాలని, విద్యార్థులు పోటీ తత్వాని అలవర్చుకోవాలని అన్నారు. ఓయూ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో వస్తున్న మార్పులు గమనిస్తూ విద్యార్థుల నిరంతరం కొత్త విషయాలను తెలుసుకోవాలన్నారు. సమవేశంలో అంబేద్కర్ విద్యాసంస్థల కరెస్పాండెంట్ డాక్టర్ సరోజ, డైరెక్టర్, ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

జైలు నుంచి విడుదలై దొంగతనాలు

చిక్కడపల్లి, నవంబర్ 20: వాహనాలు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు పాత నేరస్తులను చిక్కడపల్లి క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆటో, నాలుగు బైక్‌లు, రెండు ఫోన్లు రికవరీ చేశారు. చిక్కడపల్లి డీఐ శేఖర్ వివారల ప్రకారం ఈనెల 9న చిక్కడపల్లి సాయిబార్ రెస్టారెంట్ వద్ద ఆటో చోరీ ఐనట్టు ఎ.ప్రేమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సీసీ కేమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మెదక్ జిల్లాకు చెందిన కుర్మ రాజు(30)పై నగర పరిధిలో 6 కేసులున్నట్టు తెలిపారు. మరో నిందితుడు రంగారెడ్డి జిల్లా, చాదర్‌గూడెంకు చెందిన చాకలి బాల్‌రాజ్ (36)పై నగరంలోని పలు పీఎస్‌ల్లో 25 కేసులున్నాయి. ఎస్ఆర్‌నగర్ పీఎస్‌లో పీడీ యాక్ట్ పెట్టారు. గత నెలలోనే జైలు నుంచి నిందితులిద్దరూ విడుదలై తిరిగి దొంగతనాలకు పాల్పడుతున్నారు.

PUBLIC NOTICE

All the general public hereby informed that my client Pokala Baswaraj Son of Pokala Veerana age : 64, Occ : Business Residing at H.no. 3-3, Shivalayam Rd kadthal Ranga Reddy dist - 509358 is entering into Agreement of sale.
With pertaining to a Open Plot located in Athvelli Sri Ragvendra Nagar colony Medchal Malkajgiri, Secunderbad-500010- by virtue of Sale Deed of late B.Bshwant Rao S/o late Babu Rao Age about 82, Occ: Business R/o Resala Bazar Bolarum Secunderabad entering a Agreement of Sale with his Sole daughter as his legal heir of her father property for the vide doc no 414 of 1987 registered at the office of the Sub-registrar Ranga Reddy Dt 26-05-1987 a Open plot.
All or any person(s) any legal heirs of B.Bshwant Rao S/o late Babu Rao claiming an interest in the Schedule Property or any part thereof by any manner i.e., sale, gift, lease, inheritance, exchange, mortgage, charge, lien, trust, possession, easement, attachment or otherwise howsoever are hereby required to bring it to the notice of undersigned with all the documentary proofs at my office T.Niteen Advocate situated at Shop no 5 Pulla Palli Balaiah Complex Beside Mee- Seva Vinayak Nagar Neredmet Ph 9246247819, within five (7) days from the date hereof, failing which my client will proceed to complete the Mutation, without any reference to such claim and the same, if any, shall be considered as waived.
SCHEDULE PROPERTY
Open Plot no 256 Sy no 245, 268, 269, 270, 271, 272, & 273, in site area admeasuring 266 square yards, vide doc no 414 of 1987 registered at the office of the Sub-registrar Ranga Reddy Dt 26-05-1987., Telangana. scheduled as under:
Boundaries:
NORTH : 33ft Road, SOUTH: Plot no 226, EAST : Plot no 257, WEST : Plot no 255
T. NITEEN (ADVOCATE)
LLB., LLM., (IPR), (IPM)
Plot No.5, Pullapalli Balaiah Complex, Vinayak Nagar, Neredmet, Secunderabad.
Ph:9246247819